సమావేశంలో మాట్లాడుతున్న దాస్యం వినయ్‌భాస్కర్

బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేయాలి

పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్

న్యూ శాయంపేట, ఏప్రిల్ 21 : వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ పిలుపునిచ్చారు. 31వ డివిజన్ న్యూ శాయంపేటలోని పద్మశాలి భవన్‌లో ఆదివారం బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ నియోజక వర్గంలో పార్టీ బలంగా ఉందన్నారు. కొంతమంది నాయకులు అధికారం కోసం పార్టీ మారారని, కార్యకర్తలు పార్టీ వెంటనే ఉన్నారన్నారు. పార్టీకి అభ్యర్థి గెలుపుకోసం కార్యకర్తలు సైనికులా పని చేయాలని సూచించారు. పార్టీకి కష్ట కాలంలో అండగా ఉండే వారిని కాపాడుకుంటామన్నారు. డివిజన్లలోని కార్యకర్తలు స్వచ్ఛందంగా సమావేశం నిర్వహించుకోవడం అభినందనీయమని తెలిపారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జోరిక రమేశ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోడం సంపత్, జానకి రాములు, డాక్టర్ సదానందం, వెంకటేశ్, గండ్రకోట రాకేశ్‌యాదవ్, వెంకటేశ్వర్లు, ఫాతిమా చారి, ఉపేందర్, కరుణాకర్, శివ, చిన్నకుమార్, రాజు, రమేశ్, సదానందం, ప్రభాకర్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

సోడాషపల్లిలో ఎమ్మెల్యే పల్లాను కలిసిన కడియం యువసేన సభ్యులు

ఎమ్మెల్యే పల్లాతో బీఆర్ఎస్‌లోనే కొనసాగుతాం

కడియం యువసేన వేలేరు మండల సభ్యులు

వేలేరు, ఏప్రిల్ 21 : జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతామని వేలేరు మండల యువజన నాయకులు, కడియం యువసేన సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం కడియం యువసేన మండల అధ్యక్షుడు సూత్రపు సంపత్ మరికొందరు యువజన నాయకులు సోడాషపల్లిలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలందరం తీవ్రంగా శ్రమించి స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేగా కడియం శ్రీహరిని గెలిపిస్తే, బీఆర్ఎస్ పార్టీకి, కార్యకర్తలకు నమ్మకద్రోహం చేశారని అన్నారు. రాజకీయాల్లో ఊసరవెల్లిలా రంగులు మారుస్తున్న కడియంకు వ్యతిరేకంగా పని చేస్తామని తెలిపారు. కడియం శ్రీహరికి దమ్ముంటే బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందిన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపిక

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 21 : హైదరాబాద్ మియాపూర్ డీపీఎస్ స్కూల్‌లో ఈనెల 25 నుంచి 27 వరకు జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఆదివారం హనుమకొండ జిల్లా జూనియర్స్(అండర్–18 బాలబాలికల) బాస్కెట్‌బాల్ జట్టును సెయింట్ గ్యాబ్రియల్స్ హైస్కూల్‌లో ఎంపిక చేసినట్లు జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు తాళ్లపెల్లి రాజు, కార్యదర్శి డోలి సాంబయ్య తెలిపారు. బాలురు అండర్–18 విభాగంలో సుధాకర్, వరుణ్, విష్ణ్వక్, నితీశ్‌కుమార్, సాయికుమార్, సందీప్, సుభాష్, అభిరామ్, నూరేశ్, దేవీశ్రీ, శ్రీవైభవ్, వివేక్, స్టాండ్‌బైగా సాయిచరణ్, రణధీర్, మణిదీప్, స్నిహల్ ఎంపికయ్యారు. అలాగే, బాలికల విభాగంలో మారి హాసిని, మీనాక్షి, యుక్తి, విర్ధహ, వెల్లిక, షరోన్, శ్రీహరిణి, శ్రీజ, వర్షిక, శివాణి, నిత్య, చరిత, స్టాండ్‌బైగా ప్రవళిక, మేఘన, లాస్య, శివాణి ఎంపికయ్యారు. కార్యక్రమంలో పీఈటీ విజయ్‌కుమార్, కోచ్‌లు ఎండీ ఇర్ఫాన్, సునీలా, అసిస్టెంట్ కోచ్ యశ్వంత్, సీనియర్ క్రీడాకారులు సాగర్, వంశీ, దిలీప్, రమేశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-323227

WANTED

jobs Apply Now!

★Wanted PRO's for degree College admissions (22 years Experience College). Contact Immediatly Cell: 8121554649
NTW-000

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K ఏజెంట్ కమీషన్. 6K. Ph: 9640258899, 9640468899.
NT-311831-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

బీఆర్ఎస్ మండల కో–ఆర్డినేటర్‌గా యాదగిరి

జనగాం యాదగిరి

చిల్పూరు, ఏప్రిల్ 21 : బీఆర్ఎస్ మండల కో–ఆర్డినేటర్‌గా మండలంలోని చిన్న పెండ్యాలకు చెందిన జనగాం యాదగిరిని నియమించారు. ఈ మేరకు బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. మహిళా విభాగం మండల అధ్యక్షురాలిగా కిష్టాజిగూడేనికి చెందిన పోలు రమను నియమించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన మారెపల్లి సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని తాటికొండ రాజయ్య పార్టీ శ్రేణులను కోరారు. తన ఎన్నికపై యాదగిరి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు పాలకుర్తి మండల సభ

పాలకుర్తి, ఏప్రిల్ 21: ఈ నెల 22న(నేడు) ఉదయం 11గంటలకు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రాములు తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మండల సర్వసభ్యసమావేశానికి ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

ఆలయానికి మైక్‌సెట్ బహూకరణ

బచ్చన్నపేట, ఏప్రిల్ 21 : మండలంలోని బండనాగారం ఆంజనేయ స్వామి ఆలయానికి గ్రామానికి చెందిన కొప్పురపు రాజేంద్రప్రసాద్ రెడ్డి తన తండ్రి, రిటైర్డ్ టీచర్ వెంకట రెడ్డి జ్ఞాపకార్థం రూ.15వేల విలువైన మైక్‌సెట్‌ను ఆదివారం అందించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ సామాజిక కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గాలమ్మ, మాధవీలత పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

- **రైతులకు మద్దతు ధర అందిస్తాం**
- **జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**

మాట్లాడుతున్న కలెక్టర్

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 21 : యాసంగి (2023–24)కు సంబంధించి రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల జిల్లాలో ఈదురు గాలులతో కూడిన అకాల వర్షం కురవడంతో పలు కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసిందని తెలిపారు. ఈ విషయంలో రైతులు అధైర్యపడొద్దని ఆయన సూచించారు. చివరి ధాన్యం గింజ వరకూ కొనుగోలు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 195 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించగా, 180 కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు మొదలయ్యాయని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలోని 4,382 మంది రైతుల నుంచి 24,423 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు షేక్‌రిజ్వాన్ బాషా పేర్కొన్నారు.

టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలి..

అకాల వర్షాల నేపథ్యంలో అన్ని కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉండేలా మార్కెటింగ్‌శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా ఆదేశించారు. తడిసిన ధాన్యంతోపాటు కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే లారీల ద్వారా రైస్ మిల్లులకు తరలించాలని ఆయన సూచించారు. ఎలాంటి జాప్యం లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని పేర్కొన్నారు. మాయిశ్చర్ వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, వీటి వివరాలను వంద శాతం ట్యాబ్ ద్వారా ఆన్‌లైన్ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు. శనివారం కురిసిన అకాల వర్షంతో చిల్పూరు మండలంలోని పల్లగుట్ట కొనుగోలు కేంద్రంలో 167 ధాన్యం బస్తాలు పాక్షికంగా, నర్మెట మండలం బొమ్మకూరులో 25బస్తాలు స్వల్పంగా తడిసినట్లు కలెక్టర్ తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే ధాన్యం విక్రయించి, మద్దతు ధరను పొందాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా సూచించారు.

బీఆర్ఎస్‌లో చేరిన సొసైటీ డైరెక్టర్

కృష్ణమూర్తికి గులాబీ కండువా కప్పుతున్న సుజాత

దేవరుప్పుల, ఏప్రిల్ 21: మండలంలోని చినమడూరుకు చెందిన దేవరుప్పుల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం డైరెక్టర్ ముసిగుంపుల కృష్ణమూర్తి తిరిగి బీఆర్ఎస్‌లో చేరారు. ఆదివారం చినమడూరులో జరిగిన ఓ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షురాలు గొడుగు సుజాత పాల్గొని కృష్ణమూర్తికి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. గతంలో బీఆర్ఎస్‌లో క్రియాశీలక పాత్ర పోషించిన కృష్ణమూర్తి ఇటీవలె కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అక్కడ ఇమడలేక తిరిగి సొంతగూటికి వచ్చారని నాయకులు తెలిపారు. బీఆర్ఎస్ మండల యూత్ నాయకుడు వంగ అర్జున్, మేడ సోమనర్సయ్య పాల్గొన్నారు.

కుంభకోణాలకు నిలయం కాంగ్రెస్

బీజేపీ వరంగల్ ఎంపీ అభ్యర్థి అరూరి రమేశ్

సమావేశంలో మాట్లాడుతున్న అరూరి రమేశ్

దేవరుప్పుల, ఏప్రిల్ 21: దేశాన్ని సుదీర్ఘ కాలం పాలించిన కాంగ్రెస్ హయాంలోనే పెద్ద ఎత్తున అవినీతి, కుంభకోణాలు వెలుగు చూశాయని, ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నదని బీజేపీ వరంగల్ ఎంపీ అభ్యర్థి అరూరి రమేశ్ విమర్శించారు. ప్రధాని మోదీ పాలనలోనే ఆర్థిక వ్యవస్థ బలోపేతమైందని, దేశభద్రత మెరుగుపడి ప్రపంచంలోనే భారతదేశానికి గుర్తింపు లభించిందన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్లు బీఆర్ఎస్‌లో ఎన్నో పదవులు అనుభవించిన కడియం శ్రీహరి అధికార దాహంతో కాంగ్రెస్‌లో చేరారని రమేశ్ విమర్శించారు. మాదిగ నేతలను రాజకీయంగా ఎదగకుండా కుట్రలకు పాల్పడుతున్నందున ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి లేగ రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నుంచి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో ఉన్న కడియం కావ్య దళితుల ముసుగులో ఉన్న ఓసీ అన్నారు. రాజ్యాంగం అందించిన రిజర్వేషన్లను దొడ్డిదారిన అనుభవిస్తున్న కడియం కుటుంబానికి ఈ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. పంటలకు సాగునీరందించడంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి విఫలమయ్యారని ఆయన తెలిపారు. దీంతో పాలకుర్తి నియోజకవర్గంలో 25వేల ఎకరాల్లో వరి ఎండిపోయిందన్నారు. రైతులకు నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దుబ్బ రాజశేఖర్‌గౌడ్, దొంగరి మహేందర్, నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్‌కుమార్, మండల అధ్యక్షుడు కాసాని సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి రాజోజు నర్సింహాచారి, సోషల్ మీడియా కన్వీనర్ శివకుమార్, నాయకులు రామగిరి గణేశ్, భాస్కర్, అన్వేశ్, రమేశ్, నాగరాజు, బ్రహ్మచారి, శ్రీను పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఎన్నికల కోడ్‌ను పాటించాలి

పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి

కోలుకొండలో మాట్లాడుతున్న సీఐ మహేందర్‌రెడ్డి

దేవరుప్పుల, ఏప్రిల్ 21 : ఎన్నికల కోడ్‌ను అందరూ పాటించాలని పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ఉదయం సైకిల్‌పై పర్యటించిన ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. మద్యం సేవించి వాహనాలు నడుపొద్దన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలని మహేందర్‌రెడ్డి వివరించారు. సీఐతోపాటు స్థానిక ఎస్సై చెన్నకేశవులు సైకిల్‌పై రాగా రామచంద్రాపురం, కోలుకొండ, అప్పిరెడ్డిపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఉదయం పూట కూడళ్లలో యువత, కూలీలు, రైతులతో సీఐ మహేందర్‌రెడ్డి వారితో మమేకమై మాట్లాడారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, ప్రలోభాలకు గురికాకుండా ఓటు వేయాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉందని, అతిక్రమిస్తే చర్యలు ఉంటాయన్నారు. పోలీసు శాఖ ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటుందని, నిర్భయంగా కలవొచ్చన్నారు. గ్రామాల్లో అపరిచితులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని సూచించారు.

బొమ్మకూర్ కొనుగోలు కేంద్రంలో మాట్లాడుతున్న రోహిత్‌సింగ్

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

అధికారులకు అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ ఆదేశం

నర్మెట, ఏప్రిల్ 21 : అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అధికారులను ఆదేశించారు. మండలంలోని హన్మంతాపూర్, బొమ్మకూర్‌లో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం ఆయన తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా..? అని రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రోహిత్‌సింగ్ మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని సివి ల్ సప్లయ్ అధికారులకు సూ చించారు. హన్మంతాపూర్‌లో 40 టార్పాలిన్లు జనగామ మార్కెట్ నుంచి తెచ్చుకోవాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జీల ట్రక్ షీట్లను వెంటనే ఓపీఎంఎస్‌లో ఎంట్రీ చేయాలన్నారు. ఏపీఎం మదారపు రవి, ఆర్‌ఐ సాయిబాబా సీసీలు యాదగిరి, కవిత, వీవోఏలు కవిత, రోజా పాల్గొన్నారు.

చిన్నారులకు ప్రోగ్రెస్ కార్డులిస్తున్న సీడీపీవో ఫ్లోరెన్స్

చిన్నారులకు మొదటి ఆరేళ్లు ఎంతో విలువైంది

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 21 : చిన్నారుల జీవితంలో మొదటి ఆరు సంవత్సరాలు ఎంతో విలువైందని ఐసీడీఎస్ సీడీపీవో ఫ్లోరెన్స్ అన్నారు. ఆదివారం మండలంలోని అక్కపల్లిగూడెం, సముద్రాల, ఇప్పగూడెంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో స్కూల్‌డే నిర్వహించారు. ఇప్పగూడెంలో నిర్వహించిన సమావేశంలో చిన్నారులకు ప్రోగ్రెస్ కార్డులు అందించారు. ఈ సందర్భంగా ఫ్లోరెన్స్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆహ్లాదకర వాతావరణం ఉంటుందన్నారు. పాటలతో కూడిన విద్యాబోధన అందిస్తున్నట్లు ఆమె వివరించారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలను వినియోగించుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ దివ్య, అంగన్‌వాడీ టీచర్లు రజిత, మంజుల, ఉపేంద్ర, రేణుక, విజయ, పార్వతి, లలిత, చంద్రకళ, సునీత, విజయ, ఏఎన్ఎంలు రమణ, రాజ్యలక్ష్మి, రేఖ పాల్గొన్నారు.

వడదెబ్బతో వృద్ధుడి మృతి

పుల్లయ్య(ఫైల్)

గార్ల, ఏప్రిల్ 21: వడదెబ్బతో వృద్ధుడు మృతిచెందిన ఘటన గార్ల మండల కేంద్రంలోని దంపకం బజారులో ఆదివారం జరిగింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. దంపకం బజారుకు చెందిన చింతల పుల్లయ్య(88) ఎండదెబ్బకు అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లారు. చికిత్సపొందుతూ మృతిచెందాడు. ఆయనకు నలుగురు కుమారులు, ఐదుగురు కూతుళ్లు ఉన్నారు.

వివాహ వేడుకలకు హాజరైన ఎర్రబెల్లి

దేవరుప్పుల, ఏప్రిల్ 21 : మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం జరిగిన వివాహ వేడుకలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. చౌడూరుకు చెందిన బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు మేక సంపత్‌కుమార్ కూతురు శ్రీయ వివాహం రంజిత్‌కుమార్ యాదవ్‌తో జరిగింది. వేడుకలకు మంత్రి ఎర్రబెల్లి హాజరయ్యారు. మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్‌లో కొడకండ్లకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు అందె యాకయ్య అల్లుడి వివాహం జరుగగా వధూవరులను ఆయన ఆశీర్వదించారు. కార్యక్రమాల్లో నాయకులు తీగల దయాకర్, బస్వ మల్లేశ్, కొల్లూరు సోమయ్య, చింత రవి, మలిపెద్ది శ్రీనివాస్‌రెడ్డి, ఏల సుందర్, పాము మోహన్, కృష్ణమూర్తి, గోలి ఉప్పల్ రెడ్డి, కుతాటి నర్సింహులు, ఆలకుంట్ల యాదగిరి, తోటకూరి కిష్టయ్య, నీలారపు వేణు, శ్రీకాంత్, రాజన్న, శంకర్, దశరథ, చంద్రప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

చౌడూరులో వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎర్రబెల్లి

26నుంచి కేశిరెడ్డిపల్లిలో బీరప్ప జాతర

బచ్చన్నపేట, ఏప్రిల్ 21 : కురుమల ఆరాధ్య దైవమైన బీరప్ప ఉత్సవాలను మండలంలోని కేశిరెడ్డిపల్లిలో ఈ నెల 26నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో కురుమ సంఘం నాయకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే బీరప్ప ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది, భక్తుల కోసం చలువ పందిళ్లు వేయించారు. ఈ నెల 26న మంద పోచమ్మ పూజ, 27న మైల తీయుట, 28న బియ్యం సుంకు పట్టుట, గంగకు పోవుట, రాత్రి లగ్న బోనాలు, 29న బీరప్ప కామరాతి కల్యాణం, మందమీద సరుగు వేయుట, గావు పట్టుట, 30న కాశీరామక్క కథ ఉంటుంది. మే 1న గ్యారడి వేషం, ఎల్లమ్మ వేషం, సంగనివేషం, రాత్రి నాగవెల్లి బోనాలు, 2న అక్క మహంకాళి, బోగన్న బీరప్పకామరాతి వేషాలు, 3న గొర్ల లగ్గాలు, భయ్యన్నకు చేయుట, 4న మైల తీయుట వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ బాధ్యులు తెలిపారు. బంధుమిత్రుల రాకతో పది రోజులపాటు కురుమల ఇళ్లల్లో పండుగ వాతావరణం ఉంటుంది. బీరప్ప ఉత్సవాలకు అందరూ సహకరించాలని నిర్వాహకులు కోరారు.

'మిషన్‌భగీరథ' పైపులైన్‌కు లీకేజీ

వృథా అవుతున్న తాగునీరు

స్టేషన్‌ఘన్‌పూర్‌లో మిషన్‌భగీరథ పైపులైన్‌కు లీకేజీ ఏర్పడి వృథా అవుతున్న తాగునీరు

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 21 : ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు బీఆర్ఎస్ పాలనలో ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు 'మిషన్‌భగీరథ' అమల్లోకి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో స్వచ్ఛమైన నీరు పైపులైన్ లీకేజీతో వృథా అవుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు విమర్శిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మండల కేంద్రంలోని 5, 8 వార్డుల్లో డ్రైనేజీలు నిండి రోడ్డుపై మురుగునీరు ప్రవహిస్తున్నా గ్రామ పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు 11వ వార్డులో మిషన్ భగీరథ పైప్ లైన్‌కి లీకేజీ ఏర్పడి తాగునీరు వృథా అవుతున్నది. ఇదే పైపులైన్‌కు మురుగునీరు కలుస్తున్నా పట్టించుకునే వారు లేరు. దీనిపై గ్రామపంచాయతీ అధికారులు పరిశీలించి మిషన్‌భగీరథ పైపులైన్‌కు ఏర్పడిన లీకేజీకి మరమ్మతులు చేయాలని, తాగునీటి వృథాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు. డ్రైనేజీలను శుభ్రం చేసి పారిశుద్ధ్యాన్ని పరిరక్షించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

8వ వార్డులో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ

వల్మిడి ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకులు

వైభవంగా మహా పూర్ణాహుతి

వల్మిడి సీతారామచంద్రస్వామి ఆలయంలో పూజలు

పాలకుర్తి, ఏప్రిల్ 21: శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని మండలంలోని వల్మిడిలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో వేడుకలను ఘనంగా జరిపారు. ఆదివారం ఆలయంలో పూర్ణాహుతి నిర్వహించారు. ఉత్సవమూర్తులకు అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. మేళతాళాలతో మహా పూర్ణాహుతిని చేపట్టారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి రాములోరిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. అనంతరం అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈవో భాగం లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

శ్రీకాంత్‌గౌడ్‌కు ఆహ్వాన పత్రిక ఇస్తున్న జాతర కమిటీ సభ్యులు

ఆలయ నిర్మాణానికి ఆర్థిక చేయూత

దేవరుప్పుల, ఏప్రిల్ 21: మండల కేంద్రంలోని భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయాల ప్రాంగణంలో నిర్మించతలపెట్టిన పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి నిధులు సమకూర్చేందుకు బీఆర్ఎస్ నాయకుడు, ప్రముఖ పారిశ్రామిక వేత్త బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ సుముఖత వ్యక్తం చేశారు. ఈ నెల 24నుంచి దేవరుప్పులలో ఉప్పుల మల్లన్న జాతర జరుగనుండగా జాతర కమిటీ ఆదివారం ఆయనను కలిసి ఆహ్వాన పత్రికను అందించింది. పంచముఖ ఆంజనేయస్వామి గుడి నిర్మాణంపై ప్రస్తావించగా, తాను నిర్మాణ బాధ్యతను తీసుకుంటానని తెలిపినట్లు అర్చకుడు పెద్దాపురం వెంకటేశ్వరశర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బూత్కూరు రామ్మోహన్‌రెడ్డి, మునగాల ఉమాప్రకాశ్, కాసారపు సోమిరెడ్డి, గోలి ఉప్పల్‌రెడ్డి, తీగల దయాకర్, కారుపోతుల సందీప్‌కుమార్ పాల్గొన్నారు.

సివిల్ ర్యాంకర్ ప్రణయ్‌కుమార్‌కు సన్మానం

ప్రణయ్‌కుమార్‌ను సన్మానిస్తున్న విష్ణువర్ధన్, సురేఖ

చిల్పూరు, ఏప్రిల్ 21 : సివిల్స్‌లో జాతీయ స్థాయిలో ర్యాంక్ సాధించిన రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన కొయ్యడ ప్రణయ్‌కుమార్‌ను పలువురు సత్కరించారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్, మండలంలోని శ్రీపతిపల్లికి చెందిన పొగాకుల విష్ణువర్ధన్ గౌడ్, సురేఖ దంపతులు ఆదివారం ప్రణయ్‌కుమార్‌ను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌గౌడ్ మాట్లాడుతూ దళిత కుటుంబంలో జన్మించిన ప్రణయ్‌కుమార్ క్రమ శిక్షణతో చదువుకుని, ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని అత్యున్నత స్థాయికి ఎదగడం అభినందనీయమన్నారు.

వాహన తనిఖీలో రూ.1.38 లక్షలు సీజ్

నర్మెట, ఏప్రిల్ 21: ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ. లక్షా 38 వేలను మండల కేంద్రంలో పోలీసులు సీజ్ చేశారు. ఆదివారం వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమతులు లేకుండా తీసుకెళ్తున్న డబ్బును గుర్తించినట్లు సీఐ సాయి రమణ తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థ నారాయణపూర్ మండలానికి చెందిన ఎర్రోళ్ల యాదయ్య సరైన ఆధారాలు చూపకుండా తీసుకెళ్తున్న రూ.1.38 లక్షలను సీజ్ చేసి ఎలక్షన్ గ్రీవెన్స్ కమిటీకి పంపించామన్నారు. తనిఖీల్లో ఎస్సై శ్రీకాంత్ యాదవ్, కానిస్టేబుళ్లు, రాజు, రమేశ్, ధనుంజయ్ పాల్గొన్నారు.

నర్మెటలో నగదును పట్టుకున్న పోలీసులు

జనగామ చౌరస్తా : అధ్యాపక దంపతులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

లింగాలఘనపురం హైస్కూల్‌లో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 21 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1988–90 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం జరిగింది. విజయ మినీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. మూడున్నర దశాబ్దాల కాలం తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని యోగ క్షేమాలు తెలుసుకున్నారు. విద్యార్థి దశలో గడిపిన మధురమైన క్షణాలు స్మరించుకొని ఆనందించారు. అనంతరం వారికి విద్యా బోధన చేసిన పూర్వ అధ్యాపకుడు ఎన్ సంజీవరెడ్డి–విజయ దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు డాక్టర్ మాచర్ల భిక్షపతి, అస్నాల శ్రీనివాస్, వెంకన్న, భాస్కర్, లక్ష్మీపతి, రావెల రవి, భానుప్రసాద్ పాల్గొన్నారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. 2006–2007 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఒకే వేదికపైకి చేరుకుని చిన్ననాటి తీపిగుర్తులను నెమరు వేసుకున్నారు. ప్రస్తుత హైస్కూల్ హెడ్మాస్టర్ మల్లికార్జున్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు ప్రభాకర్, లింగారెడ్డి, బాలనర్సయ్య, నాగభూషణం, ప్రసాద్, లక్ష్మీభవానీ, రత్నాకర్‌రెడ్డి మాట్లాడారు. ఆ రోజుల్లో విద్యార్థులకున్న అవకాశాలు, ప్రతిభాపాటవాలు, క్రమశిక్షణ, ఏకాగ్రతను వివరించారు. అనంతరం పూర్వ విద్యార్థుల నాటి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నర్సిరెడ్డి, కార్తీక్, మధు, రాజు, శ్రీశైలం, జహంగీర్, శ్రావణ్, కళ్యాణి, రజిత, రజని, సమీన, వేల్పుల, మహేశ్, నరేశ్, జీ నరేశ్ పాల్గొన్నారు.